క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో మహా చండీయాగం

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని గంధంవారిగూడెంలో గల బాలయోగిని మాణిక్యేశ్వరి మాత ఆశ్రమంలో సోమవారం అమ్మవారు సరస్వతీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా ఆలయంలో చండీయాగం నిర్వహించారు. ఆశ్రమ ప్రధాన అర్చకుడు దేశ గంగాధర స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పెన్షనర్ల కమిటీ ఎన్నిక

మునుగోడు: రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల సంఘం మునుగోడు మండల నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండోజు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా గాదరి శరనార్థి, కోశాధికారిగా నకరకంటి అంజయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎం.సీతారాములు, కె.రంగారెడ్డి, అంజమ్మ, డి.సాయిలు, జి.యాదగిరిరెడ్డి, ఎస్.ఎల్లయ్యలను ఎన్నుకున్నారు.

వైద్య శిబిరం

మునుగోడు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి నర్మద ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యులతో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 105 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాహుల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఓ ఉద్యోగం సాధించిన రజిత



శాలిగౌరారం: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన గ్రూపు–2 ఫలితాల్లో 850వ ర్యాంకు సాధించిన శాలిగౌరారం మండలంలోని శాలిలింగోటం గ్రామానికి చెందిన జాల రజిత ఎంపీఓగా ఉద్యోగం పొందారు. ఎస్సెస్సీ వరకు మండలంలోని వల్లాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన రజిత.. ఇంటర్మీడియట్ వల్లాలలోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో చదివింది. డిగ్రీ నకిరేకల్‌లోని మల్లికార్జున కాలేజీలో చదివింది.

గ్రేడ్ -3 మున్సిపల్ కమిషనర్ ఉద్యోగం సాధించిన నరేష్



రామగిరి(నల్లగొండ): నల్లగొండ మండలం చిన్న సూరారం గ్రామానికి చెందిన కారింగు నరేష్ గ్రూప్–2 ఫలితాల్లో గ్రేడ్ -3 మున్సిపల్ కమిషనర్‌గా ఉద్యోగం సాధించాడు. నరేష్ 2013లో బీటెక్ పూర్తి చేశారు. గతంలో నరేష్ 7 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. సివిల్ కానిస్టేబుల్, వీఆర్వో, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్, ఉద్యోగం చేశాడు. ప్రస్తుతం దేవరకొండలో రిజిస్ట్రేషన్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

1న పీఓపీ కార్మికుల సమావేశం

నల్లగొండ టౌన్: భవన నిర్మాణ రంగంలో పనిచేసే పీఓపీ కార్మికుల సమావేశం అక్టోబర్ 1న నల్లగొండ పట్టణంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండలో ఉండే పీఓపీ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసుకుని. ఐక్యంగా తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

మర్రిగూడ : శివన్నగూడెం గ్రామ సహకార సంఘం అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని రైతు సేవా సహకార బ్యాంకు చైర్మన్ బాలం నర్సింహ అన్నారు. సోమవారం మర్రిగూడ మండలంలోని శివన్నగూడెం రైతు సేవా సహకార పరిమిత సంఘం 62వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను విడతల వారీగా పరిష్కరించుకుందామన్నారు. అనంతరం గ్రామంలో పెట్రోల్ బంక్, సూపర్ మార్కెట్, ఫంక్షన్ హాల్ నిర్మించడానికి పాలకవర్గం తీర్మానం చేసింది. కార్యక్రమంలో వైస్ చైర్మన్ యాదగిరిరావు, సీఈఓ మధుగౌడ్, వెంకటేష్, రాజశేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రం స్తూపానికి ఎమ్మెల్సీ నివాళి

మర్రిగూడ : మండలంలోని ఖుదాబాక్షపల్లి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు అయితగోని రామచంద్రం వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రం స్తూపానికి మాజీ ఎమ్మెల్సీ ఉజ్జిని యాదగిరిరావుతో కలిసి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శిరగోని బలరాం, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు చెల్లం పాండురంగారావు, బూడిద సురేష్, బుర్ర శేఖర్, భిక్షంరెడ్డి, యాదిరెడ్డి, రఘుమయ్య, ఎరుకలి నిరంజన్, ఇస్కిల్ల మహేందర్, మేతరి యాదయ్య, పొట్ట అశోక్, ఎరుజాల మహేందర్, ఈదయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ వేడుకలు

నల్లగొండ పట్టణంతోపాటు నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లోని గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఆనందంగా జరుపుకున్నారు. గ్రామ కూడళ్లలో బతుకమ్మలను ఒకచోటకు చేర్చి పూజలు నిర్వహించి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆడి పాడారు. అనంతరం అందుబాటులో ఉన్న చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



నల్లగొండ పట్టణంలోని రామాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నకిరేకల్ : బతుకమ్మ పూజలో ఎమ్మెల్యే వేముల వీరేశం



మునుగోడు : తమఎత్తు బతుకమ్మతో మహిళలు



నల్లగొండ పట్టణంలోని రాక్‌హిల్స్ కాలనీలో..



నల్లగొండ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో..



నల్లగొండ : బతుకమ్మలకు అఖండ హారతి ఇస్తున్న అర్చకుడు



నల్లగొండ : వీటీ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నల్లగొండ : ఎన్జీ కళాశాల ఆవరణలో ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో..



నార్కట్‌పల్లి : బతుకమ్మలను తీసుకెళ్తున్న మహిళలు



శాలిగౌరారం : ఆకారంలో..



కేతేపల్లి: ఇనుపాములలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చిట్యాల : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కట్టంగూర్ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నాంపల్లి: బతుకమ్మలతో మహిళలు



కనగల్ : బతుకమ్మలతో మహిళలు



నార్కట్‌పల్లి : రెడ్డి కాలనీలో..



నల్లగొండ : బతుకమ్మ ఆడుతున్న ఆయుష్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు



నల్లగొండ : విద్యానగర్ కాలనీలో..



నల్లగొండ పట్టణంలో బతుకమ్మలను తీసుకెళ్తున్న మహిళలు



జెమిని టెక్స్‌టైల్స్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



నల్లగొండ పట్టణంలోని రామగిరి అందాలు వీధిలో బతుకమ్మను తీసుకెళ్తున్న మహిళలు



నల్లగొండ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో..



నల్లగొండ : వల్లభరావు చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు



నల్లగొండ : ఆర్జాలబావిలో..



నల్లగొండ : బతుకమ్మలకు పూజలు చేస్తున్న నీటిపారుదల శాఖ, మిషన్ భగీరథ ఉద్యోగులు



నల్లగొండ : కంచర్ల టవర్స్‌లో..



కట్టంగూర్ : గార్లబావిగూడెంలో..

బతుకమ్మ వేడుకలు విజయవంతం

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కాలేజీ ఆవరణలో ఈ నెల 25 రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు విజయవంతం అయ్యాయని రెడ్డి జాగృతి జిల్లా మహిళా అధ్యక్షురాలు మందడి సంధ్యారెడ్డి అన్నారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడు గాదె సైదిరెడ్డి, యువజన అధ్యక్షుడు మైల మురళీధర్‌రెడ్డి, కందిమల్ల నాగమణిరెడ్డి, కోమటిరెడ్డి అరుణబుచ్చిరెడ్డి, యాస సరళరెడ్డి, జినుగు జ్యోతిరెడ్డి, నామిరెడ్డి శ్రీలతరెడ్డి, మైల జ్యోతిరెడ్డి, బోధనపు శోభారెడ్డి, అలుగుబెల్లి వెంకట్‌రెడ్డి, కంచరకుంట్ల వెంకట్‌రెడ్డి, గున్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, కోట్ల అశోక్‌రెడ్డి, నాగార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు

నాంపల్లి: దేవీ నవరాత్రుల సందర్భంగా నాంపల్లి మండలం పసునూరు గ్రామంలో సోమవారం విలేజ్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ ఏవీ రెడ్డి రూ.10 వేలను టోర్నమెంట్ నిర్వహణకు అందజేశారు. విజేతగా రాకర్స్ టీమ్ నిలిచి రూ. 5 వేలు నగదు బహుమతిని ఏవీరెడ్డి నుంచి అందుకున్నారు. టోర్నమెంట్‌కు వీరమల్ల శేఖర్ కిట్లు, షేక్ అబ్బాస్ షీల్డు స్పాన్సర్ చేశారు. కార్యక్రమంలో మల్లేష్, వినోద్, కోటేష్, సాలయ్య, పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కనగల్: మండలంలోని పగిడిమర్రి గ్రామానికి చెందిన వడ్డెబోయిన సోములు(65) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలిసిన గ్రామ మాజీ సర్పంచులు గోలి నర్సిరెడ్డి, గోలి జగాల్‌రెడ్డి సోమవారం సోములు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మారగోని సైదులు, మాజీ సర్పంచ్ సుంకిరెడ్డి కృష్ణవేణి, కృష్ణారెడ్డి, వేమిరెడ్డి రవీందర్‌రెడ్డి, సుంకిరెడ్డి కేశవరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా గంగ తెప్పోత్సవం

శాలిగౌరారం: మండలంలోని తిరుమల రాయునిగూడెంలో దుర్గామాత మాలధారులు సోమవారం రాత్రి శాలిగౌరారం ప్రాజెక్టులో గంగ తెప్పోత్సవం నిర్వహించారు. ప్రత్యేకంగా తయారుచేసిన గంగతెప్పకు మాలధారులు శాలిగౌరారం ప్రాజెక్టు వద్ద ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం గంగతెప్పను శాలిగౌరారం ప్రాజెక్టులో వదిలిపెట్టారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ



ట్రోఫీతో సౌమ్య

కనగల్ : హైదరాబాదులో జరిగిన 17వ జాతీయ హ్యాండ్‌బాల్ పోటీల్లో కనగల్ మండల పరిధిలోని జి.యడవెల్లి ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న పర్సనబోయిన సౌమ్య ప్రథమ స్థానం సాధించినట్లు ఎంఈఓ పద్మ సోమవారం తెలిపారు. సౌమ్యను ఎంఈఓ వల్లపట్ల పద్మ, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు డి.విజయలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ నారాయణ, కవిత, సీఆర్పీ సంతోష్‌కుమార్‌లు అభినందించారు.

సరస్వతి ఆలయానికి భక్తుల తాకిడి

శాలిగౌరారం: రాష్ట్రంలో రెండో బాసరగా ప్రసిద్ధిగాంచిన శాలిగౌరారం మండలంలోని అడ్లూరు గ్రామంలో గల శ్రీవీణగాణ నృత్య సరస్వతి ఆలయంలో సోమవారం అక్షరాభ్యాసం, పూజలు ఘనంగా జరిగాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు దుర్గాదేవి.. సరస్వతిదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. సరస్వతీ దేవి జన్మనక్షత్రం మూలా నక్షత్రం కూడా కలిసి రావడంతో సరస్వతీ దేవి ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ పూజారి, వంశపారంపర్య ధర్మకర్త పానుగంటి అశోకాచారి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

నాంపల్లి: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాంపల్లి మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద అమ్మవారిని సరస్వతీ దేవిగా అలంకరించి అర్చకులు పూజలు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

రిజర్వేషన్లు అనుకూలించలే..

నకిరేకల్ : ఎన్నికల కమిషన్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచుల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. ఇప్పటికే ఆయా స్థానాల్లో రిజర్వేషన్లు ఖరారు చేసి అధికారికంగా ప్రకటించడంతో ఇంత కాలం పదవులపై గంపెడు ఆశలు పెట్టుకున్న పలువురు మాజీ ప్రజాప్రతినిధులు నిరాశకు లోనయ్యారు. తాజా రిజర్వేషన్ల ద్వారా కొత్తవారికి అవకాశాలు రానున్నాయి. కొంత కాలంగా ఆయా స్థానాలకు పోటీ పడుతూ ప్రజల్లోకి వెళ్లిన నేతలు అయోమయంలో పడ్డారు. రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వస్తాయని ఆశపడ్డ మండలంలోని పలువురు మాజీ ప్రజాప్రతినిధలకు ఏం చేయాలో పాలుపోవడంలేదు. నకిరేకల్ నియోజవవర్గంలో ఆరు మండలాల్లో ఎంపీపీ–6, జెడ్పీటీసీ–6 స్థానాలు, సర్పంచ్–126, ఎంపీటీసీ స్థానాలు–75 ఉన్నాయి. వీటిలో మహిళలకు 78 స్థానాలు రిజర్వు చేశారు. ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాల్లో ఐదు, సర్పంచ్ స్థానాల్లో 73 మహిళలకు కేటాయించారు. నియోజవర్గ స్థాయిలో సర్పంచ్ స్థానాలు 126 ఉండగా.. మహిళలకు 39 దక్కాయి. బీసీలకు 42, ఎస్సీలకు 28, జనరల్ కేటగిరిలో 49 స్థానాలు రిజర్వు చేశారు. ఎంపీటీసీ స్థానాలు 75కుగాను 34 మహిళలకు కేటాయించారు. ఎస్సీలకు 16, బీసీలకు 32, జనరల్ కేటగిరిలో 27 స్థానాలు రిజర్వు చేశారు. నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికలు మొదటి విడతలో జరుగునున్నాయి.

శరన్నవరాత్రి వేడుకలు



చిట్యాల : సరస్వతీ దేవి అలంకరణలో దుర్గమ్మ



కట్టంగూర్ : దుర్గామాతకు పూజలు చేస్తున్న మాజీ ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య తదితరులు



మునుగోడు : గంగోరిగూడెంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



నకిరేకల్ : చందుపట్లలో దుర్గామాత మండపం వద్ద బహుమతులు అందజేస్తున్న సీఐ వెంకటేశం



శాలిగౌరారం : అడ్లూరులోని శ్రీవీణగాణ నృత్య సరస్వతి ఆలయంలో అక్షరాభ్యాస కార్యక్రమం